ఎరువులఉత్పత్తిపేరుతో దుర్వ్యయం

సింధ్రీ ఫ్యాక్టరీపై బ్రిటిష్‌పెత్తందార్ల కంట్రోలు

విపరీత ధరలకు సరుకు విడుదలకాక ఉత్పత్తి స్తంభించే ప్రమాదం

కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన అఖండవిజయాలలో ఒకటి సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం అని దేశంలో పెద్ద ప్రచారం సాగుతోంది, ప్రాచ్యదేశాల్లో ఇంతపెద్ద ఫ్యాక్టరీ మరెక్కడా లేదనీ, రోజుకు 1000 టన్నుల చొప్పున ఎరువు ఈ ఫ్యాక్టరీలో తయారు కాగలదనీ, దీనివల్ల మనదేశ అవసరాలన్నీ తీరిపోతాయనీ ప్రభుత్వ నాయకులు దీర్ఘోపన్యాసా లిస్తున్నారు. అసలు విషయమేమిటో ఈ వ్యాసంలో వివరింపబడింది.

సింధ్రీ ఫ్యాక్టరీలో ఎరువుల ఉత్పత్తి ప్రారంభమై 14 నెలలయింది. అయినా, దాని ఉత్పత్తి శక్తికి తగిన సరుకు - రోజుకు 1000 టన్నులు - ఇప్పటికీ తయారు కావడంలేదు. కాని అప్పుడే "అధికోత్పత్తి" అనేవ్యాధిదీన్ని పీడిస్తోంది! ఫిబ్రవరి 3వ తేదీన "హిందుస్థాన్ టైమ్సు" ప్రకటించిన వార్త ప్రకారం, జనవరిలోనే దాని ఉత్పత్తిని తగ్గించవలసివచ్చింది. కొద్ది రోజులలో అసలే ఉత్పత్తి జరక్కుండాపోవచ్చు

ఖర్చు రు. 22 కోట్లు!

దీనికి మొత్తం రు. 22 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. మన స్వతంత్ర భారత దేశానికి "సహాయం" చేయడానికోసం బ్రిటిష్ కంపెనీ ఎంతో "ఔదార్యాన్ని" ప్రకటిస్తూ ముందుకొచ్చింది. తీరా చూచే సరికి, ఈ"సహాయం" రు 22 కోట్లు అని తేలింది. ఇంత పెట్టుబడితో దినుసులు అయిన యంత్రాలన్నీ, అనుకున్న ఉత్పత్తి ఇంకా ప్రారంభం కాకముందే మూలపడుతున్నాయి.

తయారైన ఎరువుకు ధరలు నిర్ణయించే విషయంలో ఫ్యాక్టరీ అధికారులు ఏపద్ధతి నవలంబిస్తున్నారో ఎవరికీ తెలియదు. ఉత్పత్తి కంత ఖర్చు అవుతూందో అంతకన్నా తెలియదు తోసా జపాన్ దేశం రవాణా ఖర్చులన్నీ మినహాయించుకొని, టన్నుకు రు. 340 చొప్పున మనదేశంలోనే అమ్మకోగలిగింది; కాని సింధ్రీ ఫ్యాక్టరీ టన్ను 1 కి రు. 550 నిర్ణయించింది. టన్ను రు. 865 చొ॥నఇండియా ప్రభుత్వమే గరిష్ఠధర నిర్ణయించింది.

విడుదల కాక 60 వేల టన్నులసరుకు నిలవ

ఈ మధ్య వ్యవసాయశాఖ మంత్రి డాక్టరు దేశముఖ్ సహితం ఒక ఉపన్యాసంలో, ఎరువుల ఖరీదులు చాల హెచ్చుగా ఉన్నాయనీ రైతులు వాటిని ఉపయోగించుకోలేక పోతున్నారనీ అంగీకరించాడు. అయినప్పటికీ ప్రభుత్వమే ఈ విపరీతమైన ధర నిర్ణయించింది. అందుచేత, జనవరి ప్రారంభం నాటికి 60,000 టన్నుల సరుకు విడుదల కాక ఫ్యాక్టరీలో నిల్వ ఉండిపోయిందంటే ఆశ్చర్యమేముంది? వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు కోటాలు నిర్ణయింపబడినమాట వాస్తవమే కాని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలవద్ద 1 లక్ష 25 వేల టన్నుల సరుకు విడుదల కాకుండా నిల్వ ఉన్నప్పుడు ఈ 60,000 టన్నులనెలా కొంటారు?

కొన్నాళ్ళతర్వాత పైధర టన్నుకు రు. 40 చొప్పున తగ్గించబడింది. (ఏ ఆధారంమీద తగ్గించారో ఎవరికీ తెలియదు); ఉత్పత్తికూడా తగ్గింపబడింది. అయినా పరిస్థితి బాగుపడలేదు. ఫిబ్రవరి 1వ తేదీనాటికి నిల్వ ఉన్న సరుకు మొత్తం 75,000 టన్నులకు హెచ్చింది. నేడు మన దేశంలో రైతాంగం సంవత్సరానికి 4 లక్షల టన్నుల ఎరువు మాత్రమే వినియోగిస్తున్నారు. పేద రికంవల్ల వారంతకంటే ఎక్కువ కొనుక్కోలేకున్నారు. ఇకముందు ఆ కొద్ది మాత్రపుసరుకుకూడా వారికి లభించకుండా పోతుంది.

జపాను పరిసాగు పద్ధతి

సింధ్రీఫ్యాక్టరీఎరువులకూ, ప్రభుత్వం పెద్ద ఆట్టహాసంగా ప్రచారం చేస్తున్న జపాన్ పరిసాగు పద్ధతికీ చాలదగ్గర సంబంధం ఉంది.

మన ఆహార మంత్రులు సరుసగా ఆరు సంవత్సరాలు "అధికాహారోత్పత్తి" ప్రణాళికల క్రింద అనేక ప్రయోగాలు చేశారు. మన్నీ ఆధ్వర్యం క్రింద ఎన్నో వనమహోత్సవాలు జరిగాయి. ఇప్పుడు మన వ్యవసాయ మంత్రి డాక్టరు దేశముఖ్ పరిధాన్యం ఉత్పత్తికి ఒక సరికొత్త రహస్యం కనిపెట్టాడు. అదే జపాన్ పరిసాగు పద్ధతి.' ఈ పద్ధతివల్ల మనదేశం ఒక్క సంవత్సరంలో స్వయం సమృద్ధిని పొందగల్గుతుందని ఆయన వాగ్దానం చేస్తున్నాడు. బొంబాయిలోగాని, మధ్య ప్రదేశ్‌లోగాని, మద్రాసు రాష్ట్రంలోగాని మన మంత్రులిక కరువుసుగురించి ఉపన్యాసా లివ్వవక్కరలేదని ఆయన ధైర్యం చెబుతున్నాడు. మన రైతాంగం జపాను పరిసాగు పద్ధతి నవలంబించి కరిపండిస్తే, కనిలెక్కల్యాలు సమకూరుతాయని దేశముఖ్ హితవు చెబుతున్నాడు.

అసలు రహస్యం

కాని డాక్టరు దేశముఖ్ ఈమధ్య ఇచ్చిన ఒక ఉపన్యాసంలో అసలు రహస్యాన్ని బయటపెట్టాడు. సంవత్సరమంతా ధారాళంగా వర్షం కురిస్తేనే జపాను పరిసాగు పద్ధతి ఆచరణ సాధ్యమవుతుందని ఆయన చెప్పాడు. అంత వర్షం మనదేశంలో ఎలా లభిస్తుందో రాష్ట్ర ప్రభుత్వాలకు గాని, రైతాంగానికిగాని ఆయన చెప్పలేదు!

అయితే, ఆ ఉపన్యాసంలో ఎరువుల యొక్క అవసరాన్ని గురించి - ముఖ్యంగా అమ్మోనియా సల్ఫేటు ప్రాముఖ్యతను గురించి - దేశముఖ్ నొక్కి చెప్పాడు. జపాన్‌లో ఎక్కువ పరిధాన్యం పండడాని కిదొక ప్రధాన కారణంగా కనిపిస్తుంది

అపూర్వ పరిశోధన!

జపాన్ పరిసాగు పద్ధతివల్ల అద్భుతమైన ఫలితాలు కలుగుతాయని డాక్టరు దేశముఖ్ చేసిన అపూర్వ పరిశోధన వెనక ఒక రహస్యం ఉంది. ప్రభుత్వం వద్ద, సింధ్రీ ఫ్యాక్టరీలోను ఎరువుల నిల్వలు అంతకంతకు పెరిగిపోతున్న సమయంలో ఈ "పరిశోధన" జరిగింది! వీటి అమ్మకపు బాధ్యత అంతా ఆహార, వ్యవసాయశాఖది! వాటిని కొనుక్కోగలశక్తి మన రైతులకు లేదు; అందువల్లనే వారు ఎరువుల్ని ఉపయోగించుకోలేక పోతున్నారని అంగీకరించాడు. అయినప్పటికీ ప్రభుత్వమే ఈ విపరీతమైన ధర నిర్ణయించింది. అందుచేత, జనవరి ప్రారంభం నాటికి 60,000 టన్నుల సరుకు విడుదల కాక ఫ్యాక్టరీలో నిల్వ ఉండిపోయిందంటే ఆశ్చర్యమేముంది? వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు కోటాలు నిర్ణయింపబడినమాట వాస్తవమే కాని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలవద్ద 1 లక్ష 25 వేల టన్నుల సరుకు విడుదల కాకుండా నిల్వ ఉన్నప్పుడు ఈ 60,000 టన్నులనెలా కొంటారు?

కొన్నాళ్ళతర్వాత పైధర టన్నుకు రు. 40 చొప్పున తగ్గించబడింది. (ఏ ఆధారంమీద తగ్గించారో ఎవరికీ తెలియదు); ఉత్పత్తికూడా తగ్గింపబడింది. అయినా పరిస్థితి బాగుపడలేదు. ఫిబ్రవరి 1వ తేదీనాటికి నిల్వ ఉన్న సరుకు మొత్తం 75,000 టన్నులకు హెచ్చింది. నేడు మన దేశంలో రైతాంగం సంవత్సరానికి 4 లక్షల టన్నుల ఎరువు మాత్రమే వినియోగిస్తున్నారు. పేదరికంవల్ల వారంతకంటే ఎక్కువ కొనుక్కోలేకున్నారు. ఇకముందు ఆ కొద్ది మాత్రపుసరుకుకూడా వారికి లభించకుండా పోతుంది.

జపాను పరిసాగు పద్ధతి

సింధ్రీఫ్యాక్టరీఎరువులకూ, ప్రభుత్వం పెద్ద ఆట్టహాసంగా ప్రచారం చేస్తున్న జపాన్ పరిసాగు పద్ధతికీ చాలదగ్గర సంబంధం ఉంది.

టక్కావీ బుణాల బండారు

మన రైతులు ప్రభుత్వం నిర్ణయించిన నిషేధధరలకు ఎరువులుకొనుక్కోలేరనే వాస్తవ విషయాన్ని గుర్తించి, ప్రభుత్వం టక్కావీ బుణాలరూపంలో ఎడ్వాన్సుగా ఎరువులివ్వడం ప్రారంభించింది. వాటిని కోతలు పూర్తయిన వెంటనే వసూలుచేసుకొంటుంది. ఐతే, ఇతర అప్పులస్కీములు, బాపుల కబ్జిడీ స్కీములమాదిరిగానే ఈ స్కీములూ విఫలమైపోతుంది. ఎందుకట్ల?

ఈ టక్కావీ బుణాలు సొంత భూములున్న వారికే యివ్వబడుతున్నాయి. వారుమాత్రమే బుణాలకు తగిన "హామీలు" చూపగలరు అయితే మనదేశంలో అత్యధిక సంఖ్యాకులైన రైతులకు సొంతభూములు లేవు. కౌలుదార్లుగనో, ధాన్యపు శిస్తులు ఎల్లప్పుడూ ఒకే ప్రమాణంలో చెల్లించేవారుగానో ఉన్నారు. ఇట్టివారికి టక్కావీ బుణాలీయబడవు. కారణమేమంటే, తగిన హామీలు పరికుండవు. అటువంటప్పుడు యీ స్కీము ఎలా జయప్రదమవుతుంది?

భూస్వామ్య సంబంధాలు

మనప్రభుత్వం వస్తూత్పత్తికి ప్రోత్సాహమివ్వడంలో చాల కుతూహల పడుతూన్నట్లు నటిస్తూంది. నిజానికి ప్రోత్సాహమంతా భూస్వాములకు, గుత్త వ్యాపారస్తులకు, విపరీత లాభాలు సంపాదించేవారికి మాత్రమే యివ్వబడుతూంది. ఆహార ధాన్యాలు విరివిగా లభించాలంటే, భూస్వాములు తమ కిష్టమైన ధరలకు ధాన్యం అమ్ముకొనే స్వేచ్ఛ ఉండాలి! బట్ట ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే, మిల్లు యజమానుల లాభకాంక్షకు ప్రోత్సాహం యివ్వాలి! ఇలాగే అన్నిటి విషయమూను. అయితే బట్ట తయారుచేసే కార్మికునికి మాత్రం ఎట్టి ప్రోత్సాహం అవసరంలేదు! కనీసపు కూలి కూడా యివ్వనక్కరలేదు! రైతు పండించే పంటలో ముప్పాతికభాగం భూస్వామి, ఋణదాత లాక్కుపోతూన్నప్పుడు ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహ మెక్కడనుంచి వస్తుంది?

ప్రస్తుతం మన దేశమంతటా పరిస్థితి యిలాగే ఉంది.

వ్యవసాయంలో నేటి భూస్వామ్య సంబంధాలు అడుగుల్లో ఉన్నంతకాలం అధికాహారోత్పత్తికి ఎన్ని స్కీములు తయారు చేయబడినా ప్రయోజనం శూన్యం; ఫ్యాక్టరీలలో వస్తూత్పత్తి విషయంకూడా ఇంతే. మన రైతాంగ ప్రజల్లో అధికభాగం దారిద్ర్యంతో కుమిలిపోతున్నారంటే, నేటిభూస్వామ్య సంబంధాలే మూలకారణమని చెప్పకలసియుంటుంది.

కథానిక

సంధ్యా స్వప్నం

టి. నాగేశ్వరరావు

ఆకాశం అంచుపైన మేఘాలు ఆదేనాపాణం. దానికోసమే!"

ఎర్రబడ్డాయి. ఎర్రశాంతి లోకాన్ని కౌగలించుకొంటోంది. పల్చని ఎండ పడమటనుంచి వెంబడిస్తోంటే తూర్పు దెసకు నీడలు త్వరితంగా ప్రాకుంటూ పోతున్నాయి. పరిష్కారం కాని విషమ పరిస్థితుల పట్టిపీడ్నల్లో యిరుక్కొని వెంబడిస్తోంటే జీవితాల్నుంచి పరుగెత్తే అశాంతులకుప్పలే. భవిష్యత్తులో ఆశల్ని దాచుకొని చాలీచాలని జీవితాలను చాలీచాలనిజీతాలతో గుణించుకొంటూ బ్రతుకుల్ని నల్లచీకటి తెరలమీద పడుతున్న అభాగ్యుల రసంపింపే ఫ్యాక్టరీల్లోంచి బయటపడి ఇళ్లకు వెళ్ళుతున్నారు. రోడ్లు ప్రక్కనూగుల కాల్వల ప్రక్కగా ఎండకు మెరిసే మేడలు, అందమైన ఆడవాళ్ళ ముఖాలు, అద్దంలా ప్రతి ఫలించే కొత్త కార్ల ధ్వనులూ. దుకాణాల సందడీ, హోటళ్ళముందు రేడియోల గోలా - ఆకర్షించవు; ఇంటిదగ్గర దారిద్ర్యపు సంసార దృశ్యం కళ్ళల్లో మెరుపులతో స్నంత వరకూ.

హోటల్ ముందు చెట్టు క్రింద తూర్పున్న నూకాలమ్మ సంధ్యాశాంతిలో నిట్టూర్పు విడిచి, పెదవి విరచింది. ఆ నిట్టూర్పులో, ఆ పెదవి విరుపులో ప్రాద్దుట్నుంచీ తానుపడ్డ అవస్థ అక్కరకురాలేదన్న బాధ, ద్వేషమూ, నిరాశా వ్యక్తమైనాయి. పాపలా డబ్బులు డబ్బాలో పడలేదు. భర్తానికి కోపం గొడ్డు పోయిందా అనిపించింది ఇంతకుంది యింత సంపాదిస్తారు. హోటళ్ళకూ, సినిమాలకూ, విలాసాలకూ, యింత ఖర్చుచేస్తారు. 'బాబూ! పేదదాన్ని ధర్మం' అని తను పొట్ట చేత్తో పట్టుకొని అడిగితే ఒక్క చిల్లి కానికూడా యేయకుండా పైగా తిట్లు ఎందుకు తిడతారో నూకాలమ్మ చాలాసార్లు ఆలోచించింది. ఇప్పుడు కూడా అలోచిస్తోంది. ఇంతకూ ఎవరో బూట్లుచప్పుడు చేసుకుంటూ హోటల్లోంచి బయటికి వస్తున్నారు. ఆలోచనకి అంతరాయం కలిగింది.

"బాబుగోరూ!-కానీ దయచేయండి కడుపు మాడిపోతుండాది" పొట్టచేత్తో పట్టుకొని దీన అరపు అరచింది నూకాలమ్మ బయటికి వస్తూన్న అతని చూసి

నూకాలమ్మ దగ్గరి ఆగాడు అతను. రేగినజుట్టు, వాడిన ముఖం, మాసిన చొక్కా, ఫ్యాంటూ, చేతిలో కానీ సిగరెట్టూ, కళ్ళకు అద్దాలు, కొంచెంగా పెరిగిన గడ్డం. తనవంక అశ్చర్యంగా చూడటం నూకాలమ్మకు కొత్త అనిపించింది. కాని ధర్మం చేస్తాడనే ఆశ వుంది.

"అవ్వా! దయగా పిలిచావు" ఈ కాళ్లన్నీ ఏంచేస్తావు" అన్నాడుపిచ్చిగా చిరునవ్వు నవ్వుతూ.

నూకాలమ్మ ప్రక్కకు చూపించింది. అయిదేళ్ళ మనుమరాలు మాసిన చిరిగుడ్డను పట్టుకొని కూర్చుంది, పొట్టేపోయే వాళ్ళను ధర్మం అడుగుతూ. "చాంతల్లి జాదీకుల్లో పెట్టింది, పస్తూ, కడుపులో అగ్నిపర్వతాలు పరులు

"హి...హ్హి" వికృతంగా యిలిలించి తూలుతూ కుంటూ ముందుకు సాగిపోయాడు, అతను. నిజంగా పిచ్చివాడే!- అనుకుంది నూకాలమ్మ. పిచ్చివాళ్ళను చాలామందిని చూసిందిగాని ఈ రకం పిచ్చివాళ్ళను ఎన్నడూ చూడలేదు.

"అమ్మా! ... ఎల్దామా!" మనుమరాలు అన్నది కీచుగొంతుతో.

"పొద్దుగూకుతూంది...బువ్వ అడుక్కుందాం"

నూకాలమ్మ చేతికర్ర సహాయంతో మెల్లగా, బరువుగా లేచింది. మనుమరాలు చింకిగుడ్డను భుజానవేసుకొని, డబ్బా పట్టుకొని రోడ్డు ప్రక్కగా బయలుదేరింది.

"తూర్పు వీడికెల్దాం" అన్నది నూకాలమ్మ. ఆవీధికే దోవతీసింది మనుమరాలు.

వీధిలో జనసంచారం ఎక్కువగా లేదు. మనుమరాలు ముందూ, వెనక నూకాలమ్మా మెల్లగా నడుస్తూ పోతున్నారు. మనుమరాలు నడుస్తూనే కన బడ్డవారిని "కానీ యియ్యండిబాబూ! పొద్దున్నుంచి కూడులేదుబాబూ, కడుపు మండిపోతంది" అంటూ అడుక్కోవారంభించింది.

"ఇంకేటికే — గొంతుపోకుటా. ఆళ్ళు ధరమం యేల్తారనా!" అన్నది నూకాలమ్మ మందలింపుగా. ఎవరు ధర్మం వేసినీ ఎవరు ధర్మం వేయనిది ఎవరు తిట్టేవీకూడా నూకాలమ్మకు తెలుసు, అనుభవంమీద. కాని ప్రతి వారినీ ధర్మం అడక్కుండా ఉండలేదు. క్షణక్షణానికీ ఆశే.

"అమ్మా! ఆకలేత్తుందే—" మనుమరాలు అన్నది. దీప స్తంభం ప్రక్కన చిన్న మిఠాయి దుకాణాన్ని చూసి. పుట్టించిన ఈదేహమును, తనపోటివాళ్ళను ఆకలితో చంపుకుతినకపోతే — ప్రతి పనీ పొట్ట కోసమే జానా అగచాట్లుపడి చేయించకపోతే ఆకలి లేకుండా చేయరాదూ? అనుకుంది నూకాలమ్మ. తన యూహే అయి కళ్ళ జీవితంలోనూ నూకాలమ్మతనభర్త యిల్లూ చాలాసార్లు అనటం విన్నది, తానుకూడా చాలాసార్లు అనుకొంది. మనుమరాలికి మిఠాయి దుకాణం చూసిన దగ్గర్నుంచి అడుగు ముందుకు పడలేదు. నోరు ఊరింది, వరాలు సీకినయ్. కళ్ళు వాటివేపే లాగినయ్.

"అమ్మా!" అన్నది

నూకాలమ్మ చేడాగ్గా చేతిలో పెట్టింది. మనుమరాలు ఒక్కగంతులో వెళ్ళి అణామిఠాయి, అర్ధణా పళ్లాడీలు అణా కారపూసా కొనుక్కొచ్చి తాను తింటూ - అమ్మకుకు కొంచం పెట్టింది

అవి తిన్నతరువాత పైపులో మంచి నీళ్ళు త్రాగింది, మనుమరాలు. ఇంకా ప్రొద్దు శ్రుంకకేరు, అడుక్కోవటానికి మళ్ళ నడక సాగించారు కాళ్ళు నొప్పులుగా ఉన్నాయి నూకాలమ్మకు. కడుపులో అగ్నిపర్వతాలు

"హి...హ్హి" వికృతంగా యిలిలించి తూలుతూ కుంటూ ముందుకు సాగిపోయాడు, అతను. నిజంగా పిచ్చివాడే!- అనుకుంది నూకాలమ్మ. పిచ్చివాళ్ళను చాలామందిని చూసిందిగాని ఈ రకం పిచ్చివాళ్ళను ఎన్నడూ చూడలేదు.

"అమ్మా! ... ఎల్దామా!" మనుమరాలు అన్నది కీచుగొంతుతో.

"పొద్దుగూకుతూంది...బువ్వ అడుక్కుందాం"

నూకాలమ్మ చేతికర్ర సహాయంతో మెల్లగా, బరువుగా లేచింది. మనుమరాలు చింకిగుడ్డను భుజానవేసుకొని, డబ్బా పట్టుకొని రోడ్డు ప్రక్కగా బయలుదేరింది.

"తూర్పు వీడికెల్దాం" అన్నది నూకాలమ్మ. ఆవీధికే దోవతీసింది మనుమరాలు.

వీధిలో జనసంచారం ఎక్కువగా లేదు. మనుమరాలు ముందూ, వెనక నూకాలమ్మా మెల్లగా నడుస్తూ పోతున్నారు. మనుమరాలు నడుస్తూనే కన బడ్డవారిని "కానీ యియ్యండిబాబూ! పొద్దున్నుంచి కూడులేదుబాబూ, కడుపు మండిపోతంది" అంటూ అడుక్కోవారంభించింది.

"ఇంకేటికే — గొంతుపోకుటా. ఆళ్ళు ధరమం యేల్తారనా!" అన్నది నూకాలమ్మ మందలింపుగా. ఎవరు ధర్మం వేసినీ ఎవరు ధర్మం వేయనిది ఎవరు తిట్టేవీకూడా నూకాలమ్మకు తెలుసు, అనుభవంమీద. కాని ప్రతి వారినీ ధర్మం అడక్కుండా ఉండలేదు. క్షణక్షణానికీ ఆశే.

"అమ్మా! ఆకలేత్తుందే—" మనుమరాలు అన్నది. దీప స్తంభం ప్రక్కన చిన్న మిఠాయి దుకాణాన్ని చూసి. పుట్టించిన ఈదేహమును, తనపోటివాళ్ళను ఆకలితో చంపుకుతినకపోతే — ప్రతి పనీ పొట్ట కోసమే జానా అగచాట్లుపడి చేయించకపోతే ఆకలి లేకుండా చేయరాదూ? అనుకుంది నూకాలమ్మ. తన యూహే అయి కళ్ళ జీవితంలోనూ నూకాలమ్మతనభర్త యిల్లూ చాలాసార్లు అనటం విన్నది, తానుకూడా చాలాసార్లు అనుకొంది. మనుమరాలికి మిఠాయి దుకాణం చూసిన దగ్గర్నుంచి అడుగు ముందుకు పడలేదు. నోరు ఊరింది, వరాలు సీకినయ్. కళ్ళు వాటివేపే లాగినయ్.

"అమ్మా!" అన్నది

నూకాలమ్మ చేడాగ్గా చేతిలో పెట్టింది. మనుమరాలు ఒక్కగంతులో వెళ్ళి అణామిఠాయి, అర్ధణా పళ్లాడీలు అణా కారపూసా కొనుక్కొచ్చి తాను తింటూ - అమ్మకుకు కొంచం పెట్టింది

అవి తిన్నతరువాత పైపులో మంచి నీళ్ళు త్రాగింది, మనుమరాలు. ఇంకా ప్రొద్దు శ్రుంకకేరు, అడుక్కోవటానికి మళ్ళ నడక సాగించారు కాళ్ళు నొప్పులుగా ఉన్నాయి నూకాలమ్మకు. కడుపులో అగ్నిపర్వతాలు

గ్రంథ పరిచయం

అతడు - ఆమె

(నవల)

శ్రీ టప్పల లక్ష్మణరావు

వెల: 3రు.

ప్రతులకు:

కొమర్రాజు వినాయకరావు

రామచంద్రరావుపేట, విజయవాడ.

ఇది బారిష్టరు చిదంబరశాస్త్రి, ప్రొఫెసర్ శాంతల వైవాహిక జీవితంలో పరిపక్వతేళ్ళ కాలాన్ని దినచర్యల రూపంలో వర్ణించిన తెనుగు నవల. స్వతంత్రతెనుగునవలలలోఉత్తరుమయిన వాటిలో ఒకటిగా చెప్పవచ్చు

శాస్త్రి శుద్ధ ఆంధ్రుడు. కాని అతని సంస్కృతి, విజ్ఞానం అంతా విదేశీయం. రుచులలో చిన్నప్పటినుంచీ తిన్న వెల్లుల్లి వేసి వండిన తెలకపిండి కూర, మరో మిరపకాయవేసి నూరిన ఉసిరికాయ పచ్చడిమీద అభిమానం పోకపోయినా, కళాదృష్టిలో మహాబలిపురపు శిల్పాలకన్న బ్రిటన్‌లోని స్టోన్ హెంజి, డ్రూయిడ్సు, అతనిని ఎక్కువ ఆకర్షిస్తాయి.

కాంత పెరుగుదల, చదువు, సంస్కారము పూర్తిగా జాతీయం "తెలిసే తేసిన గూజాఫలము" కీర్తనలో మాటల తప్పులు మాత్రమే చూచిన భర్తలాగాక పాటకుని కళా మాధుర్యాన్ని చూడగలశక్తి వుంది. కందిపిండిలో వున్న రుచితోపాటు మహాబలిపురంలోని యక్షిణి శిల్పపు సుతారపు రేఖల లాలిత్యం, దామెర్ల రామారావు చిత్రాల ఔన్నత్యం కూడా ఆమెకు అందుబాటులోనే వున్నాయి.

ఈ సంస్కారాల భిన్నత్వం వారి నిత్య జీవితంలో అడుగడుగునా ప్రకటితం అవుతూనే వుంటుంది. కాని ఒక రొకరి రెండుగల ప్రేమశ్రీ మూలాలే వాటిని అధిగమిస్తూంటాయి. భార్యపై వున్న అమితమయిన ప్రేమతో అతడు ఖద్దరును అడ్డ్యాంమి కొంటూనే కడతాడు. ఇష్టం లేకపోయినా మల్లేశ్వరం బమీనం రైతుల తరపున పీపీ కాన్సిలు వకాల్తా ఫీజు లేకుండా పుచ్చుకొంటాడు కాని. అతని సంస్కృతే నేను తానుదేనే ప్రతిపక్షి అజాత వైదలలో లెక్కలు చేసుకోకుండా పద్దులోలేదు పుట్టబోయే కొడుక్కి పెట్టబోయే పేరును నిర్ణయించుకోనేటప్పుడు అక్క గారి అధీనంలోవున్న ఇరవై ఎకరాల మాగాణి అతని దృష్టిలోనే వుంది. ప్రాణం వొడ్డి ధనకుబేరుని పిల్లవాడిని రక్షిస్తాడు అతడు బహుమానంగా వదలిపోయిన ధనం తీసికొని తన మానవత్వాన్ని అమ్ముకోడానికి ఇష్టపడడు. కాని, ఆ ధనాన్ని ధర్మసంస్థల క్రిస్టీ టట్టుడు బిడుగులూ, పేద ప్రతిష్ఠలూ తేగల్బుబ్రాన్‌కోసం అంటాడుగాని వివేకానందసంస్థ కివ్వాలని అనుకోడు. జాతీయసేవకులకి ధనంఇస్తేఏదోనష్టంఅని భయంవుంది. కాని పాతిక రూపాయలు ఇచ్చినట్లు శాంతకు స్వయం సేవకు లిచ్చిన రశీదును భవిష్యత్తుకి సర్టిఫికేట్‌గా వుంచుకుంటాడు. అలాగే ఖద్దరుతో ఏ శాసన సభ్యత్వమో, మల్లేశ్వరం రైతులకి ఉద్ధరి సేవచేయడంలో భవిష్యత్తులో రాగల అమితమైన ప్రాక్టీసునీ మరిచిపోలేదు.

కాని, అతనికి తన భార్యమీది ప్రేమకు అతని యిష్టానికి విరుద్ధంగానే జాతీయోద్యమపు పొలిమేరలలో దోబూచులాడిస్తుంది ప్రజాసేవకు లాక్కుపస్తుంది తర్వాత అతడు రాబోయే లాభాల్ని చేరేజు వేసుకోవడం మరిచిపోలేక పోయినా ఆమార్పులు రాక తప్పలేదు.

మధ్యతరగతి పైపర్గంవారి ఆశలు, ఆశయాలు, ఆదర్శాలు, అహంకారాలు భావుకత్వాలు రచయిత తమ నవలలో విజయవంతంగా చిత్రించారు. చదువతగిన పుస్తకం.

—రామమోహన్

జయగీతిక

ఎమ్. వి. రహ్మాన్

(గుంటూరులో జరిగిన, ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసభలో ఏర్పాటుచేయబడిన 'గేయరచనపోటీ'లో ప్రథమ బహుమతి నందుకొన్న గేయం)

జనం మనది జైయంటూ
జయం మనది సైయంటూ
జయగీతిక వినిపిస్తూ
పదముందుకు, మునుముందుకు,
మునుముందుకు, తెనుగోడా!
మొనగాడా!

నవనర్తన మాడవోయి!
నవగీతం పాడవోయి!
నవత్వపు వెల్లువలో
నవరూపం దాల్చవోయి!
నిద్రాణుల మేల్కొల్పగ
నవనాదం సృష్టించి
పాటవిన్న జనంలేచి
జనమంతా రణంలేవ
పాతగతులు యతులువిడచి
పాటలలో మంటలు నింపెయ్!
జనం మనది జైయంటూ!
పాజహాను రుద్రమాంబ
కృష్ణరాయ ఝాన్సీరాణీ
ఛత్రపతీ చండిరాణి
అంతా నేలతల్లి బిడ్డలేను!
ఎవరెవరై తేనేం?
హరప్పామహంజదారో
హంపీ శిథిలాలయాలు
అమరావతి ఎల్లోరా
అజంతా గుహకుడ్యాల్
ఏదే దెవరది ఐతేనేం?
గతాన్ని గౌరవిస్తు
కతమేదో కానిద్దాం!
వ్రస్తుతంపు జోలి విడచి
అవ్రస్తుతపు వైరమేల?
జనం మనది జైయంటూ
వంజాబి ప్రేమికుడూ!
బెంగాలీ జెస్తవాడు!
కంజీరా చేతనున్న
బీహార్ పాటగాడు!
మరారీ జనపదుడూ!
కనడదేశ కన్నపడుచు!
తమిళదేశ తోటివాడు
గుజరాతి జనన రతకి
మనవారోయ్ వీరంతా!
మనతోనే వున్నరోయ్!
మానవాళి మనసంతతి!
గీతావళి మన సంపద!
గేయఫణతి కదంత్రొక్కు
జగతంతా మా నివాసం!
సంద్ర తరంగాల సరళి
సాగిపోయే సంకీర్తన
వినిపిద్దాం! వినిపిద్దాం!
జగమంతా కదిపేద్దాం!
జనంమనది జైయంటూ

చీరెలు, జాకెట్లు? వాళ్ళరుళ్ళ మనుమరాలు. మెడనిండా నెక్‌లెస్—నగలు, పట్టుచీర—నీలపు, పట్టు జాకెట్టు. తలలో మూచ్చటయిన పూలచెండు. తలుపుదగ్గర నిలుచొని, మనుమరాలినిండుగా తృప్తితీరాచూస్తూ, 'మీ అమ్మే గనుకవుంటే ఎంత ఆనందపడేది' అనుకుంది నూకాలమ్మ.

♦ ♦ ♦

కలకరిగిపోయింది బాధ సంద్రమై వేధిస్తోంది. ఈ లోకాన్ని కనులిప్పి చూచింది, నూకాలమ్మ. ఎవడో దుర్మార్గుడు తనజుట్టు పట్టుకొని ఈడ్చినట్టు. ఎవరో తనను తన్నినట్టు. ఎవరో తనను తిట్టినట్టు. ఎవరో తనను తిట్టేవీకూడా నూకాలమ్మకు తెలుసు, అనుభవంమీద. కాని ప్రతి వారినీ ధర్మం అడక్కుండా ఉండలేదు. క్షణక్షణానికీ ఆశే.

"అమ్మా! ఆకలేత్తుందే—" మనుమరాలు అన్నది. దీప స్తంభం ప్రక్కన చిన్న మిఠాయి దుకాణాన్ని చూసి. పుట్టించిన ఈదేహమును, తనపోటివాళ్ళను ఆకలితో చంపుకుతినకపోతే — ప్రతి పనీ పొట్ట కోసమే జానా అగచాట్లుపడి చేయించకపోతే ఆకలి లేకుండా చేయరాదూ? అనుకుంది నూకాలమ్మ. తన యూహే అయి కళ్ళ జీవితంలోనూ నూకాలమ్మతనభర్త యిల్లూ చాలాసార్లు అనటం విన్నది, తానుకూడా చాలాసార్లు అనుకొంది. మనుమరాలికి మిఠాయి దుకాణం చూసిన దగ్గర్నుంచి అడుగు ముందుకు పడలేదు. నోరు ఊరింది, వరాలు సీకినయ్. కళ్ళు వాటివేపే లాగినయ్.

♦ ♦ ♦

ఊరుములు మెరుపులు బజార్లోని గుమ్మంతో విసురుగా పైకెగురుతోంది కొబ్బరి చెట్లు తలలు నేలకేసి కొట్టుకోబోతున్నాయా అన్నట్టు నేలకేసి వొంగుతున్నాయి. మేఘాలు చీకట్లను మరిపిస్తూ నీలాకాశాన్ని కప్పివేశాయి. పెనుగాలి వీచింది. నూకాలమ్మా, మనుమరాలు పెల్లడిల్లిపోతున్నారు. చలిగి వొణికి పోతున్నారు. గాలివాన. తలదాచుకోవటానికి స్థలం లేదు. ఆ వానలో, గాలిలో, బజార్లు బడ్డారు. ఒక అందమైన మేడ మూంగుకు చేరారు. గాలివాన నిరుకుగా కొడుతోంది మెరుపులు కళ్ళను జిగేలు మనిపిస్తున్నాయి. ఉరుములు భయకంపితుల్ని చేస్తున్నాయి. ప్రాణాలుపోతున్నాయి, ఓర్చుకోలేక...

తలుపు బిగ్గరగా కొట్టింది. నూకాలమ్మ, మనుమరాలు చలికి కేకలు వేస్తోంది.

తలుపు తెరచుకొంది.

"ఎవరువువ్వు?"

"బాబ్బాబూ! పేదోళ్ళం. చలికి చత్తున్నాం. కాత్త చోటీయ్యండి బాబ్బాబూ!" అన్నది నూకాలమ్మ.

చలికి వొణుకుతోన్న వాళ్ళరంగ అదో రకంగాచూశాడు, ఆ యింటి యజమాని. ఎంతదయ, పేదోళ్ళ మీద లోకంలో ఇటువంటి మనుష్యులున్నారా? ఆశ్చర్యం వేసింది నూకాలమ్మకు.

ఆయన వాళ్ళిద్దర్నీ ఇంట్లోకి తీసుకెళ్ళాడు. మేడ చాలా బాగుంది. గోడలు అంటుకుంటే మాసిపోయేట్టు ఉన్నాయి కుర్చీలు, అద్దాల బీరువాలు, గోడలకు పటాలు, ఇంట్లో ఆడవాళ్ళు వున్నట్టు లేదు.

"ఆకలవుతుందా?" అన్నాడు ఆయన. భగవంతుడు దయతలచి పంపించిన దేవతకూడా అనిపించింది నూకాలమ్మకు. ఇద్దరూ జన్మంలో